కల్లు [illegible]ట్టు గాడి గనుక్కుండే [illegible] యా [illegible] మం[illegible] [illegible]యిం దన్నా [illegible] కల్లు [illegible] తోడి [illegible] [illegible]యిన తెలీదు [illegible]రోడి [illegible] అ యి[illegible] వోడి సకం స[illegible] యిక డ. దే[illegible] - [illegible]డు [illegible] యెని మి[illegible] రూపాయలు [illegible] - అది

"[illegible]య్యి[illegible]!" [illegible]టూ అడు తాగినోడికి [illegible] [illegible] [illegible] అడు[illegible] వుండే సావుకారి [illegible] అయి పోయిం[illegible]

"అయ్యో! [illegible] యి[illegible] [illegible] [illegible] దె[illegible]డు[illegible] యె[illegible] వడియా[illegible] య[illegible] [illegible]డి యెంత గోరం జేసినాము యెం[illegible] ఆపద నెత్తి[illegible] [illegible] దె[illegible]" [illegible]టూ నెత్తి బాదుకొంటూ సావుకారు [illegible] గిల బడి డు[illegible] [illegible] యె[illegible] గు[illegible] [illegible]బ్బింది [illegible]యి ద[illegible] [illegible] బి[illegible] [illegible] [illegible]

కాదకా వంటూ వుండేవోడు ఒగేళ లోనుండా దే మోవని. తలవ దట్టొడు.

కొండు మోటలో తలువుల్లొ కారు లోవంశ గొడవగ ఉండది.

తలువు దెరిసిందెవ్వరో జాసే తలిసి సావుకారికి పై పేజాలు పైవే సోయినై. వంతినంతులు కొండు కుమ్మలు అలుసు. కల్లు కొట్టోడి కామ్మరిది. సాకలి ఊరిగోడు. మంగలి వర్నయ్య; ఆవతలిది పాలోళ్ళ గ్రోడు వత్తం. మాంసం కొట్టు వకీపు సాయిబు వురెవిరో కాకామండి వుండా కాద

'ఏంది, వురికోసవాండ్లా?' ఎవురో తగాయింలిక్రే.

'దణ్ణాలు బాబు. నేను సావుకారు మత్తెసు పూజారి గోయిందస్వాం వుండాడా యీడ?'

'ఎంకత ?'

'అడిగో కోంవని దగందెవా'

— అక్కొ మాంవాండ్ని వట్టల్లా కూకారు. ఏకొద్దిలెమ్మంది రా అవి వాగదడిగితే, లేకరా ఉండి ఎల్లాక యింటు బెట్టుకు రమ్మంం దవి వాగ వన్నారు. అయినా అళ్ళనేటూనికి లే. ఆ క వ్వుడు ముండా కొడుకట్టాం కోడు.

'బాబా అడు వన్నారు గోతిలో దింపిండు. సౌకుగూరి అవాలెంకటు సాంబిం జతగట్టింకమని రెండు దినా లుగల్లాన్నవుడు మా దొడ్డిని గట్టిండు మా గిత్త అయావుడు బుట్టిందే వట్టుంది. ఆ రెండూ కవేలింగా గలి యీనా. ఈనోజు పొద్దుపోయి రాక ముంజేళ రెండింకి రెండు రంగులేస ఆ సీమాల్లోనడు కలిపితే అయ్యి, నోరెం జీవాలు కలిసినై... నేను డబ్బు కక్కుర్తి యుదవనై అడుకేసి నా నెత్తిన రుద్దిన పాపం ముట గట్టుకొన్నాను. అవుడు గంగేసి వంతుకే యొంకటుసాంబం జెత్తాడో నని జెరిస్తా వుంకే —'

సాంకొండు యీదితూ మొహ లెత్తిండు.

ఛరంతాలి, 'కొళ్లరెంట్ని గొడ్ల పాకలో బందుకొకటి సాయ్యాడు గోయిందస్వాంఁ' అంటడు సావు కారు.

'తెంపుకు పోయినయ్యా దొం.'

'అట్టయినా దాగుండిపో ము సాంబిం... ...అయిగొండూ ఇన్ను దివ్వుడే నాగరగంటు కితా— నాకటా న్నోకటి గుర్తుబట్టుకుని పొడుసుకొని కుమ్ముకొని పేగులు తొక్కిడీనుకొని యింత యదవవని పేసాక యింకా యెండుకు బతగ్గ నేనుకొన్ని గాతోలు . నచ్చిపోయినై బాబూ—

ఏకేడాది బాటూ రెండా వలి రూపాయల లెక్కని సంపాదించి పెట్టి అంబోతు బోయ్యింది. దాంతో బాటు ఆయిదారొంత అ నేను యంకటుసాంబిం అక్కొ గూడా జిల్లా సావుకారు గుండె అగొంత్పుక వని.

'ఛర్చి! యీంత యదవ వని జేశార్రా.'

'తక్కువన్నా ఆ పశువులు నయం'

'ఆ గోవిందస్వామి కంటే ఏ పశువైనా నయం'

'అయ్యా బాబూ నమ కండ్లకి దణ్ణాలు. కోపం తోటి. వేళ్ళకి ఎదురు తిరిగేవాడ్ని గాదు, ఇట్టాడే వాడ్ని గాను. అదెక్కడున్నాడో చెప్పండయ్యా - అడుగవలె అద్దం రాకపోతే ఏకునవని యింకటిపా వొచ్చి పడ ఇంకొ త్రాడయ్యా'


అమ ఎత సాయిబు ముంతు కొచ్చి 'యీడనెవ్వుండాదయ్యా మీ గోయిందస్వామి' అనేడు-'అయితే మాత్తరం ఎక్కి నువ్వు జూడాయితి గాదు. మానినా అడు నీకో వలకడు. అడు - వా పాపిరంగా. ఇల్లు జా చెప్పల్లో గిలగిల్లాడ్తాన్నటూడు.'

'అయ్యో పాపం యెవ్వరన్నా కొట్టి నారా?'

'కొట్టక ఎక్కి వుగోగిత్తారన్నా? అడు చేసిన పనికి.'

'ఏం చేసిండు' అకటోయి ఆత లోన వోటికి చెయ్యిద్దాం పెట్టి డు సావుకాడు. అడేం చేసినా చేసే వోడె.

'అంటుదన నిన్నకొల్లాకా వంటి వంటలు కూతుర్ని - మ సవాదలాకని యీ యింటి ముఖ్యా దిరుగలా



'గాడుతినే తిండిగా ఉండేది కాదోయ్ సర్వరూ!'

అందుకే కదండీ మీ నేను వక్క హోటల్లో భోంచేస్తాను...'

వుంటాడు. ఇయ్యాళ ఆ గీతం పోగాలవొచ్చింది'. ఎంతులు కోరన్నె చెప్పేసినాడు. అన్నా అన్నా అంటూ ఆ యిల్లాలు బావుల్ని సావాల్పిందే - ఆయానికి వంతులొచ్చి ఇంటోనికి రాక రామట్టిగాని.'

'అదికేం పోయ్యింది, గంట కట్టికి మల్లి వుంటాడు.'

'పగరిబాద అటికి చెప్తా, పాన్నా! ఏమి మాల్నె

"లేవట్నుంది గుళ్ళో పూజారు
త్రాగ్గూడ అక్కడి కెళ్ళేడు"

ఓ మేటులో దెప్పిపోయ్యింది పెట్టెకి; అక్కడి యవ్వారం.

యాళ్ళంతా యాగ్రేసు ప్రజలం... నాగు కులాలోళ్ళు యింటట్టో వుండారు. ఈళ్ళందరికి ఇళ్ళుండాయి సొంపొలాలుండాయి; పెండ్లాం బిడ్డలుండారు. పతిరోడికి సెల్లిగో, తారోళ్ళు, అక్కోళ్ళు, అమ్మో వుండారు. ఈళ్ళందళ్ళల్లో గోయిందస్వామికి మొక్కులూ, పూజారి గారి వద్దా నన్నావా, దక్షవూ వుండది. ఆ సొర వరో అను ఇందరిళ్ళల్లోను మెసల్తా వుంటాడు యే కులపోళ్ళైనా సరే సెకరోళ్ళు కూ. ఆ సెవటుగో అట్టా యిట్టా తిరగతా వారం, వోయూ లేక పంచ హాపోరాలూ జేత్తాడు

రచయితలకు మనవి

'జ్యోతి'కి రచనలు పంపే వారు అనివార్యము కాగితానికి ఒకవైపు వ్రాసి పంప గోరితే రచనతో పాటు తగినన్ని స్టాంపులు జతచేసి పంపించాలని మనవి. దీనితోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టి వారికి రచనలు తిప్పి పంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి

అంత దూరం దేనికి – ఈ పూజారి రోడే గదా, పెళ్ళయి పదకొండేళ్ళ తన కూతుర్ని – కాపరం చేస్తా తన యింటో మడా కోడల్ని, పెద్దవై రావాల్సి వుండగా తన ఇంటి గాన్ని నానా అగచాట్లు జేసిండు! యెంత నిజమోగాని యెంత అబద్ధమోగాని వస్తా వుంటుంది కెళ్ళి; ఆ యూరోళ్ళ కెరుక,




మర్రోజు తెల్లారే తలికి గుళ్ళో నిండా జనం. గుడిలో మొగతుల్లో ఊరేన్ని కేకలేత్తా వున్నారు ప్రజ. వాళ్ళవోళ్ళూ, ఎళ్ళేవోళ్ళూ తిర్నాల కింటుంది,

ఆవ... ...గన్నేరు చెట్టుకింద గోయిందస్వామి కూసున్నాడు. ఆసి తేపలూ కాల్లూ కట్టేసున్నై! అడికి మెళ్ళగా గుండు గీకి వుం. అయితే అంత మాత్రం దానికే యింత గొడవెందుకు

కట్టుగాదు అణి గుళ్ళోవోళ్ళందరు గబ్బి పెద్ద రెడ్డికి కేక సాయిబు ఇంటికి దీపు పోయ్యిర్రు... ...ళ్ళ మాదేవ వుండాడు — ఆడికి నాయి కత్తి కోత బాగా దెబ్బ వొంది దెబ్బ...

ఇగనేముంది... గోయి సాముల వనంతె అసింత అడోళ్ళ కేసి జూసి పటకలు మింగాల్సొచ్చె దెకిరు సాయెబు ... అది మొగతనాన్ని పున్నెం గట్టుకుంటు.

□□□



[గత సంచిక తరువాయి]

64

గోమతి పరీక్షలవుతున్న వారం రోజులూ రెండు పూటలా గోపాలం గారి దగ్గరికి వెళ్ళేది. ఒక్కసారి కూడా గోవిందు దానిని ఉపయోగించుకోలేదు. గోపాలంగారు స్వయంగా వచ్చి ఇదేమని అడగలేదు.

"బహుశ ఆయనకి కోపం వచ్చి ఉంటుంది. లేకపోతే ఇన్ని రోజులు మనింటికి రాకుండా ఎప్పుడూ జరుగలేదు" అంది గోమతి.

"దెయ్యాలి వేరొకరి నాపై ఎవరు కోపగించుకొన్నా, నేను చేయవలసినది ఏమీలేదు గోమతీ! ఆయనకి కష్టం కలిగించాలని కాని ఇంతవరకూ ఎవరినీ గాని నేను ఏదని అడక్కలేదు. కాపల్లో విహరించడ, మేడల్లో నివసించడం; అవి నాకిష్టం కావు. ఈ జన్మలో దానిని పొందాలన్న కోరికంటూ నా నాకు లేదు. దాని కోసం దానికోసం ఎగబడి, అందలేదని కుంగిపోవడం నాకు తెలీదు. ఉన్నదానితో తృప్తి పొందేందుకు ప్రయత్నించడం నా అలవాటు' అన్నాడు గోవిందు.

గోవిందు తన్ను ఎత్తిపొడిచిందో, అమాయకంగా అన్నాడని గోమతి తీర్మానించింది.

"నువ్వు ఉద్దేశంతో చేసినావని, అనుకోని ఇవ్వబడిన కష్టం కలిగించలేదు కే. ఏమైనా వెనక వేసుకున్నట్లు అయినా ఏమైనా జ్ఞాపకాలతో ఉంటాయి" విసుగ్గా చెప్పింది గోమతి.

అటు కూరలు తరుగుతున్న రంగమ్మ,

[illegible] బాధలు పడుకొంటున్న గోవిందు అప్పుడప్పుడు అదోలా 'ఈమెకేం అయింది' అన్నట్లు గోమతి వంక చూసేవాడు.

గోమతి కేమయిందో ఆమెకే తెలియదు. ఏదో సమయంలో పూనకం వచ్చిన దానిలా [illegible] మాటవస్తే [illegible] అంటోంది. తన్ను తరువాత ఎలా ఎందుకు అన్నానా అని బాధపడుతుంది.

ఆ రోజు కూడా మాట తూలు జారేక మనసులో ఎంతో బాధ పడింది.

"క్షమించు గోవిందూ, ఏదో తొందరపాటుగా అలా అనేసేను" అంటూ ప్రాధేయపడుతోంది.

జరిగిన కథ


గోమతి, గోవిందుచిన్ననాటి నేస్తాలు. వారివి ఇరుగు పొరుగు ఇళ్ళు. వారి అల్లరికి వూరూ వాడా ఏకమయ్యేది. ఇలా వుండగా గోమతి తండ్రి రామనాథం ఒకనాడు తల్లి దండ్రులులేని తన మేనల్లుడు గోపాలాన్ని యింటికి తీసుకు వచ్చాడు. వాడిని పెంచి పెద్దచేసే భారం తనపై వేసుకున్నాడు. గోమతిని వాడికిచ్చి పెళ్ళిచేయాలని రామనాథం దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అతనికి పెద్దచదువులు చెప్పించారు. కాని, గోమతి తన్నుగాక గోవిందును ప్రేమిస్తున్నదని భావించి గోపాలం ఆమెను పెళ్ళి చేసుకోనని చెప్పివేశాడు. గోమతి పెళ్ళి గోవిందుతో జరిగిపోతుంది. ఒకనాడు గోవిందు పని చేస్తున్న ఫ్యాక్టరిలో యాక్సిడెంటుకులోనవుతాడు. కృత్రిమపాదంతో హాస్పిటల్ నుండి యింటికి వచ్చాడు గోవిందు. గోమతి జీవితంలోకి తిరిగి గోపాలం వస్తాడు. పెద్ద హోదాలో వున్న అతడు గోమతికి మంచి ఉద్యోగం ఇప్పిస్తాడు.

గోపాలం ప్రవేశంతో ఊహించలేని అనేక మార్పులు రాసాగినై. దాంతో గోవిందు మనసు కకా వికలమై పోయింది. గోవిందు నోదార్చాలని గోమతి ఎన్నో విధాల ప్రయత్నిస్తోంది —

"క్షమించడానికి ఇందులో నీ తప్పు ఏముంది గోమతీ! నీ మనసులో ఉన్న మాట నా ఎదుట అనడానికి నీకెప్పుడూ స్వాతంత్ర్యం ఉంది. దాని వల్ల నాకు బాధ కలిగితే అది వేరే సంగతి.

"ఎంతకు పూర్వం నువ్వు అన్న మాట వల్ల బాధ కలుగలేదు. ఈ విధంగా మాటలు పడుతూ సంసారం చేయవలసి వస్తుందను [illegible] నా [illegible] జాతి [illegible] కాని నాకు తెలుసు గోమతీ! నేను [illegible] అశక్తుణ్ణి [illegible]

[illegible]



వాళ్లే. అందువల్లనే ఏదో విధంగా ఈ పరిస్థితిని సరిదిద్దలేక పోతున్నాము.

'కానీ ఏదో రూపంలో దీనికి పరిష్కారం అవసరం గోమతీ! ఎల్లకాలం ఇదే రీతిగా జరగడం హాస్యాస్పదం'

గోవిందు ఏ విషయాన్ని మనసులో ఉంచుకొని ఆమాట అన్నాడో గోమతి లోతుగా తరచి చూడలేదు. తన తొందరపాటు మాటలకి అప్పుడు అంత ఘాటుగా స్పందించి ఉండకూడదనుకొంది.

'ఇంకెప్పుడూ ఇలా నా మాటలు గోవిందూ! విష్ణు గురించి చులకనగా ఒక్క మాట అనను' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకొంది గోమతి.

గోవిందు మెల్లగా లేచి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని ప్రేమగా

గోమతి, నీ కంటితో నీరు చూస్తుంటే నా మనసు తన్ను వెక్కిరిస్తుంది. నా అశక్తతని ఎత్తి చూపుతుంది. అది నేను సహించలేను. భరించలేను" అన్నారు.

దుఃఖంగా ఉండే గోవిందు చేతులు పట్టుబడి, పన్నువరాలు పైకి కన్పిస్తున్నాయి. ఉండవలసిన కన్న కొంచెం వెచ్చగా ఉంది ఒళ్ళు.

ఈ పరీక్షలూ, చదువులూ లేగా నీ ఆరోగ్యం బాగా దెబ్బతింది గోవిందూ! రేపు డాక్టరు దగ్గరికి తప్పక వెళ్ళాలి" అంది గోమతి ఆత్రంగా.

"అవసరం అయినప్పుడు నేను చెప్తాలే. నువ్వేం కంగారు పడకు" అన్నాడు గోవిందు నెమ్మదిగా.

65

గోవిందుకి మానసికంగా, శారీరకంగా ఉత్సాహం, ఉత్తేజం కలిగించే ఉద్దేశంతో, అతనికి దగ్గరగా కాలం గడపాలని నెల రోజులు ఆఫీసుకి శెలవు పెట్టింది గోమతి.

కాని ఆ నెల రోజులు గోవిందుని ఎదురుగా కూర్చుని మార్పు లేని జీవితం అనుభవించేవరికి ఒక విధమైన విసుగుదల, దాని నుండి బయటపడాలనే కోరికా కలగసాగేయి. అతి కష్టం మీద మరి నాలుగు రోజులు గడువు గడిపింది. ఒటు మీదట ఆమె కాళ్ళు ఆ ఇంటి విలువ లేదు.

ఉదయాన్నే ఆఫీసుకి బయలుదేరుతున్న కోడల్ని చూసి, "నీ శెలవు ఇంకా కొద్ది రోజులు ఉంది కదూ" అంటూ ప్రశ్నించింది రంగమ్మ.

"నేనో అర్జంటు పనులు పూర్తి కావాలిట. వెంటనే వచ్చి జాయిన్ అవమని ఆఫీసు నుంచి ఉత్తరం వచ్చింది" అంది గోమతి.

నిజానికి రెండు రోజులకి పైగా ఉన్న శెలవును రద్దుచేసుకోటూ తనే ఆఫీసుకి ఉత్తరం వ్రాసింది గోమతి.

"వచ్చేశా అమ్మా! నువ్వులేని ఈ ఇరవై రోజులు ఆఫీసు ముఖంలో కళాకాంతులు లేవనుకో" అన్నాడు మురళి హెడ్‌గుమాస్తా తక్కిన గుమాస్తాల వంక చూస్తూ.

"అయినవానికి కానివానికి కాన్ ముఖం మాడ్చుకొని ఒక్క చిటపట ఇంకా చల్లబడుతుంది" గోమతి అందానికి అనురూపమైన అభ్యంతరాలు ఆమెకి వినపడేలా గుసగుసలాడేరు.

"గోవిందరావుగారికి ఎలా ఉంది?" మోహనరావు ప్రశ్నించేడు.

"ఇప్పుడు కులాసాగానే ఉంది" నోట్ పుస్తకం, పెన్సిల్ చేతిలోకి తీసుకోటూ గోమతి జవాబు చెప్పింది.

వ్యక్తిగతమైన ఆలోచనలని పక్కకి నెట్టి, పనిలో మనసు లగ్నం చేసి ఒకరోజు ఆఫీసులో గడిపేవరికి

గోమతి మనసు కొంచెం తేలిక పడింది. అలవాటు పడిన దారిలో ప్రవహించేటప్పుడు నమ్మకంగా ముంచుకువచ్చే పాదాల్లా గంటలు, అనాయాసంగా గడిచిపోయేయి.

సాయంకాలం ఆఫీసు నుంచి గోపాలం ఇంటికి వెళ్ళింది గోమతి. గోవిందు చేసినపనికి క్షమాపణ చెప్పుకోవలసిన విధి తనపై ఉన్నట్లు ఆమె భావించింది.

గోమతిని చూస్తూనే గోపాలం ఆత్రంగా చేతులు ముందుకు చాచి ఆహ్వానిస్తూ 'ఎంతకాలానికి వచ్చేవు గోమతీ! ఇంక నువ్వు ఎప్పటికీ నా యింటికి రావేమోనని ఎంతగా ఆందోళన చెందేను' అన్నాడు.

'అంత కంగారు పడిన వాడివి, గోమతి ఏ కారణాన వల్ల రాలేదని ఒక్కసారైనా తొంగి చూసి పోయేవా?' ఎంతో సహజంగా నవ్వులాటకి అన్నట్లు ఆ మాట అనాలని గోమతి ప్రయత్నించింది. కాని అంతకాలం గోపాలం రాలేదన్న కోపం, వ్యథ ఆ మాటలో లీలగా ధ్వనించేయి.

'ఆ రోజు, ఆ పరిస్థితిలో నువ్వు మాట మాత్రం లేకుండా వెళ్ళిపోయేక మీ ఇంటికి వచ్చి నిన్ను చూసే సాహసం నాకు లేకపోయింది గోమతీ! నన్ను, మరిచిపోయేవేమో. నా గురించిన ఆలోచనలు పూర్తిగా నీ మనసులోంచి తొలగించేసేవేమో, మగవాడివైన నీ మీద ప్రేమని చంపుకోలేని నన్ను అసహ్యించుకొన్నావేమో - అని భయపడ్డాను. కాని, ఇప్పుడు... ఇప్పుడు... నువ్వు తిరిగి వచ్చేవు గోమతీ... ఈ రోజు నా కెంతో తృప్తిగా ఉంది. ఇంతకన్న నేను ఏం కోరబోవడం లేదు' అన్నాడు తేలిక పడిన మనసుతో గోపాలం.

గోమతి గోపాలం మాట సాంతం వినలేదు. 'నా గురించిన ఆలోచనలు నీ మనసులోంచి తొలగించేసేవేమో' అన్న మాట సుడిలా ఆమె మనసులో తిరుగసాగింది. అలా చేయగలిగితే గోపాలాన్ని పూర్తిగా మరచిపోగలిగితే ఈ వ్యామోహానికి దూరంగా తొలగిపోగలిగితే... కాని... ఎలా... ఎలా... ఎలా?

గోపాలం ఆకర్షణలనుంచి, అతడు అనుభవిస్తున్న జీవితంలోని తీయదనం నుంచి తన్ను తాను రక్షించుకోవాలని గోమతి మనసు కోరుకొంది; క్రియలలో ఓడిపోయేది. గోవిందు సాన్నిధ్యంలో నిశ్చయించుకొనేది; అతని పరోక్షంలో దానిని మరచిపోయేది. తాను నడుస్తున్న దారి కంటకావృతమేనని, దాని పరసనే చక్కనైన బాట ఉందని గోమతికి తెలుసు. అయినా కాళ్ళు అటేలాగేవి, మనసు అటే మళ్ళించేది.

చలికాలంలో ఇంటిని ఎటువంటి ఆచ్ఛాదనాలేని వాడికి నిశిరాత్రి

సమయంలో ఎవరో వేసిన విరుగుడు మందులా కన్పించేవాడు గోపాలం. ఒంటిలోని రక్తాన్ని గడ్డకట్టించేలా బాధిస్తున్న ఆ చలినుంచి తప్పుకోడానికి వెచ్చదనం కావాలి. ఎదురుగా ఉన్న ఆ మంటలో వెచ్చదనం ఉంది. కాని చలితో మొద్దుబారిన శరీరానికి వేడి వెంటనే సోకదు. తగినంత వెచ్చదనం ఇంకా లభ్యం కాలేదని ముందు ముందుకుపోతే... ఫలితం ఒళ్ళు కాలుతుంది కాలిన చోట బొబ్బలెక్కుతాయి. చేతనైనంతకాలం మనిషిని బాధపెట్టి మచ్చగా మిగిలిపోతాయి. ఒక్కొక్క సమయంలో మనిషి ఆత్మాహుతిపోతే సజీవదహనం అయ్యే ప్రమాదం ఉంది అంత అనర్థం అందులో ఉన్నదని తెలిసినా చలితో వణికే మనిషి ఆ వేడినుంచి దూరంగా పోలేడు.

గోమతి పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. తను చేస్తున్న ప్రతి అడుగు తనని ఎటు లాక్కుపోతున్నదో ఆమెకి తెలుసు, ఆ దారినుంచి తప్పించుకోవాలంటే తను ఏం చెయ్యాలో తెలుసు. కాని ఆ తెలిసిన విషయాన్ని ఆచరణలో పెట్టే శక్తిని ఆమె కోల్పోయింది.

66

రెండు నెలలకాలం, గోమతిని, గోపాలాన్ని మరికాస్త దగ్గరికి తీసింది. గోవిందుతో గోపాలం చెలిమిలో ఏదో అపశ్రుతి సన్నగా ధ్వనించింది. ఆ కాలంలో గోపాలం వారింటికి ఒకటి రెండుసార్లు కన్న అధికంగా రాలేదు. గోమతి మాత్రం క్రమం తప్పకుండా వారానికి నాలుగైదుసార్లయినా గోపాలం ఇంటికి వెళ్ళి వస్తూండేది.

సాధారణంగా వారింటి వెనుక లానులో ఇద్దరూ కూర్చొని చిన్ననాటి కబుర్లు చెప్పుకొనేవారు. గోపాలం వేస్తున్న చిత్రాల గురించి మాట్లాడుకొనేవారు. ఆఫీసులో పని అంతగా లేని రోజున ఏదైనా మ్యాటినీ సినిమాకు పోయేవారు.

ఇంటా, బయటా మొదట్లో గోమతిపట్ల, గోపాలంపట్ల ఉండే గౌరవం క్రమేణా సన్నగిల సాగింది. పదిమందీ పది రకాలుగా అనుకొంటున్న మాటలు కొన్ని గోవిందు చెవుల పడేవి. కాని, వాటిని పట్టించుకోకుండా వదులుకోవాలని ప్రయత్నించేవాడు. కనీసం వాటికి ప్రాముఖ్యం ఇవ్వనట్లు నటించేవాడు. వారిద్దరిపట్ల అతనికి వల్లమాలిన నమ్మకం ఉన్నట్లు మాట్లాడేవాడు.

కాని అతని మనసులో రగులుతున్న అగ్నిగుండాన్ని, దానికి సమిధలుగా ఉపయోగపడుతున్న గోమతి ప్రతి చర్యని రంగమ్మ గ్రహించక పోలేదు. ఆ తల్లిహృదయం భయంతో

కనిపించిపోయేది. కానీ ఏమి చేసినా కి ఏమి చెప్పేందుకీ ఆమెకు అవకాశం లేదు. అలాగని చూస్తూ ఊరుకొంటే ఏమి జరుగుతుందో ఊహించుకోవడం కూడా ఆమె మనసు ఒప్పలేదు. ఏదో ఒక విధంగా ఆ ఇంటిపై విరుచుకుపడనున్న ఆపదని తప్పించవలసిన విధి తనపై ఉందని రంగమ్మ నిశ్చయించుకొంది.

అలవాటు పడిన రీతిగా కొత్త ఆప్యాయంగానే ఇంటికి చేరింది గోమతి. అప్పటికి గోవిందు భోజనం ముగించి గదిలో ఏదో చదువుకొంటూ పడుకొన్నాడు. గోమతి రావడం చూసి వచ్చావా అన్నట్లు ఒకసారి అటు చూపు తిప్పి తిరిగి పుస్తకంలో నిమగ్నమయిపోయేడు.

ఇటీవల కాలంలో గోవిందు కన్పించిన పుస్తకమల్లా చదవడం మొదలుపెట్టేడు. పుస్తక పఠనంలో లగ్నమైన అతని మనసు చెడు విషయాన్ని చాలవరకు విస్మరించ ప్రయత్నించేది. ఒక విధంగా గోమతి కాలికేసి పోయిన స్థానాన్ని ఆ పుస్తకాలు, వాటిలోని భావాలు ఆక్రమించుకొన్నాయి. వాటితో అతనికి కావలసిన ఓదార్పు, సానుభూతి, దుఃఖాన్ని మరిచిగా చూడగలిగే ధైర్యం, పరిస్థితులను నిష్పక్షపాతంగా పరిశీలించి, కార్య నిర్వహణకి పూనుకొనే నిశ్చలతత్వం అన్నీ లభ్యమవుతాయన్న నమ్మకం కుదిరింది. అందుకే వాటితో చెలిమి గోపాలం స్నేహితన్ని, గోమతి ప్రణయాంకితన్ని, తన్ను తల్లి ఆదరణ తన్న మిన్నగా కన్పించింది గోవిందుకి.

గోమతికి భోజనం వడ్డించి రంగమ్మ పక్కన వచ్చి కూర్చుంది. ఏదో చెప్పాలనే ఉద్దేశ్యంతోనే ఆమె అలా వచ్చి కూర్చుందని గోమతి గ్రహించింది, కాని అడిగి తెలుసుకొనే ధైర్యం ఆమెకి లేకపోయింది.

"గోవిందు భోజనం అయిందా?" ఏదో ఒకటి అడగాలన్నట్లు అడిగింది.

రంగమ్మ ఆ మాటకి జవాబు చెప్పలేదు. తను చెప్పాలనుకొన్న విషయం ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నది.

గోమతి భోజనం పూర్తిచేసి చెయ్యి కడుక్కొంది. రంగమ్మ అంటు గిన్నెలు సర్దడం మానేసి ఆమె వెనకనే వరండాలోకి వచ్చింది.

"నీకేం పని లేకపోతే కొంచెం సేపు ఇలా కూర్చుందాం రా" అంటూ చాప పరిచింది.

గోమతి మౌనంగా వచ్చి కూర్చుంది. గదిలోంచి గోవిందు ఖంగ్ ఖంగ్ మని రెండుసార్లు దగ్గేడు. రంగమ్మని కర్తవ్యం ముందుకు తోసింది.

"చూడు గోమతీ! నీతో కొన్ని విషయాలు చెప్పాలని ఎన్నాళ్ళనుంచో అనుకొంటున్నాను కాని

ఎప్పటికప్పుడే సమయం కలిసి రావటంలేదు. ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే అసలు ఎప్పటికీ చెప్ప వలసిన అవసరమే లేకుండా పోతుం దేమో అని...'

'గోవిందు ఆరోగ్యం గురించేనా అత్తయ్య మళ్ళ చెప్పబోయేది? తమ్ముడు చచ్చిపోవాడుగా డు. కద్దు. తుంటూ వదిలి మొండికేస్తే నేనేం చేసేది చెప్పు. ఆ మధ్య కొన్ని మాత్రలు సీసా ఇచ్చాడుగా అలాగే పడి ఉన్నాయి. డాక్టరు విశ్రాంతి అవసరం అంటే పట్టించుకోకుండా అర్ధరాత్రి దాకా మేల్కొని ఆ చదువు చూస్తున్నాడుగా! పరీక్షలో, పాసో అయితే చదివినా అర్థం ఉంది. ఇటీవల గోవిందుకి ఏమయిందో కాని నేనేం చెప్పినా వినిపించుకోడమే లేదు. నువ్వయినా చెప్పి చూడు అత్తయ్యా' అంది గోమతి ఆమె చెప్ప బోయేది తనకి తెలుసునన్న ధోరణిలో.

'ముందు నేను చెప్పాలను కొంటున్నది పూర్తిగా విను గోమతీ! అటు తరువాత నీ ఇష్టం, వాడి అదృష్టం ఈ వయసులో నేను చెయ్య గలిగేది ఏమీ లేదు కదా!

'చిన్ననాటినుంచి నీ నీడలో వాడిని పెంచేవు నీ మాట మీద వాడిని నడిపించేవు. తన డు నీమాట

విలువలేదంటున్నావు. అదే నిజమైతే ఇలా ఎందుకు జరిగిందో ఒక్క సారైనా ఆలోచించావా గోమతీ? పరిస్థితి మామూలుగా అయ్యేందుకు ఏ మాత్రమైనా ప్రయత్నించావా? నువ్వు అందుబాటులోలేని ఏవో ఆనందాలకోసం పరుగులు తీస్తుంటే వాడు నీ చేయి తప్పించుకొని దూరంగా తరలి పోతుంటే, ఇది నీ దాంపత్య జీవితంలో శుభ పరిణామం కాదమ్మా!

"నిజమే, బయట ప్రపంచంలో ఎన్నో అందమైన జీవితాలు, అంత కంటే విలువైనవి ఉండవచ్చు. కాని అవి నీవి కావు అటువంటి బ్రతుకు నీకై ఆ పరాత్పరుడు నిర్ణయించలేదు. నీది కాని దానిపై వ్యామోహం పెంచుకొని, నీది అయిన జీవితానికి, నీ వారు అనుకొన్న మనుష్యులకి దూరం అవుతున్నావు."

"మగడు, సంసారం కలగృహిణివి. పరువు మర్యాదలు కల కుటుంబంలో పుట్టి పెరిగిన పిల్లవి, ఒకరిచేత వేలెత్తి చూపించుకొనే పనులు చేయ వచ్చునా గోమతీ!"

"ఎందరో ఆడవాళ్ళు అవసరాలు కొద్దీ ఉద్యోగాలు చేసుకొంటున్నారు. వారంతా ఇల్లు పట్టకుండా ఇలాగే తిరుగుతున్నారా? ఈ ఇంటిలో నేను లేకుంటే ఏమిచేసే దానివి? వాడిని ఇంటిలో వదిలి నువ్వు ఇలా తిరగ గలిగే దానివా?

"అవిటి వాడైనా, అక్కరలేని వాడైనా వాడు భర్త. ఆ మూడు ముళ్ళు పడిన నాడే వాడితో నీ జీవితం ముడిపడిపోయింది. ఆవే శంలో ఏవో అనుకొన్నంతమాత్రాన తెగిపడే బంధాలు కావమ్మా ఇవి. మనం పుట్టి పెరిగిన వాతావరణం, మన సంఘపు కట్టుబాట్లు మనవాళ్ళకి బంధాలు వేశాయి. వాటిని వదిలించు కొని ఎంతో దూరం లేచి పోవా లని ప్రయత్నించినా విడచిన అలవాటు గుర్తులు జీవితం పొడుగునా తారస పడుతూనే ఉంటాయి.

కాస్త మంచి, మర్యాదా చూసు కొని మసలుకోవడం నేర్చుకో అమ్మా. కావాలని కోసుకొన్న కాయలు, చేదుగా ఉంటే కొరికి పారవేయ డానికి ఇవి ప్లీడరుగారి పెరట్లో జామకాయలు కావమ్మా. చీము, రక్తం ఉన్న నిండు జీవితాలు. నువ్వు ఆనాటి చిన్నారి గోమతివి కావు. బరువు బాధ్యతలు తెలుసుకొని మసలుకోవలసిన గృహిణివి" అంది రంగమ్మ తన మనసు తేలికపరచుకొంటూ.

తాను చెప్పదలచుకొన్నది చెప్పి, ఆమెని ఆలోచనకి వదిలి వంట ఇంటి లోకి వెళ్లిపోయింది రంగమ్మ. అర గంటకి పైగా గోమతి మౌనంగా

అలాగే కూర్చుని, ఆటు తర్వాత మెల్లగా గదిలోకి వెళ్ళింది.

"అటువంటి బ్రహ్మణ సీతకైనా ఆ పరాత్పరుడు నిర్ణయించలేదు.. ఆ మూడు ముళ్ళు పడిన నాటితో నీ జీవితం ముడిపడి పోయింది... అవిటివాడైనా అజ్ఞాని అయినా వాడు నీ భర్త...' ఆ తాతగారి మాటలు ఆమె మనస్సులో కదిలాయి.

అవి పదునైన అనుభవంతో ఆమె చెప్పిన మాటలు. నాన్న అంతకు భిన్నమైన పద్ధతి గోమతి గడచిన సాంసారం చూసింది. సినిమాహాళ్ళ దగ్గర కలుసుకున్న అరుణ, గోపాలం పావనంగా వేళకు తినేసుకొని గౌరవంగా మాట్లాడుకోవడం, స్నేహితుల్లా సలహాలు ఇచ్చుకోవడం ఆమె గమనించింది. ఒకానొక సమయంలో వారిద్దరూ భార్యాభర్తలు. ఆ వివాహ బంధానికి వారి మనసుల్ని కట్టి ఉంచేటంత బలం లేక వదలిపోయింది. ఈరోజు వారిమధ్య ఎటువంటి బాంధవ్యం లేదు. ఆమె, తనకై అటువంటి జీవితం ఆ పరాత్పరుడిచే నిర్ణయించబడిందని, గోపాలంతో సంతృప్తిలేని సంసారం చేస్తూ జీవితాంతం గడుపలేదు. అయినా సంఘంలో ఆమె పెద్దగా పొందిన అవమానం ఏమీ లేదు. ఆమె తండ్రి ఆస్తి, ఆమె భర్త హోదా దానిని కప్పివేసేయి. ఏ కొద్దిమందో ఏదో అనుకొన్నా ఆమె పొందుతున్న తృప్తి ముందు అవి గుర్తించవలసినంత ముఖ్యమైనవి కావు.

ఆ "చపలమనస్క" గోమతి గదిలో కాలు పెట్టింది. గోవిందు చేతిలో పుస్తకం మూసి ఉంది. ఇంటి కప్పు వైపు దీక్షగా చూస్తున్నాడు. గోమతి రెండు, మూడు నిముషాలు అలాగే నిలచి అతడి ముఖంలోకి చూసింది. అతడు ఆమె వంకకి దృష్టి తిప్పలేదు. ఆమె మరికాస్త ముందుకి వెళ్లింది. "ఏమిటంత దీక్షగా చూస్తున్నారు గోవిందూ" అంది మంచం చివరగా కూర్చుంటూ.

ఆ దీపం చుట్టూ తిరుగుతున్న పురుగుని చూస్తున్నాను. పది నిముషాలకి పైగా అది అలాగే చుట్టూ తిరుగుతూ జ్యోతిని అందుకోవాలని నానా ప్రయాస పడుతున్నది. ఎలక్ట్రిక్ బల్బుకి కొట్టుకొని దాని రెక్కలు ఒక్కొక్కటే రాలిపోతున్నాయి. అయినా అది తన ప్రయత్నం మానలేదు.

"ఆ జ్యోతి తనపాలిటి మృత్యువు అని తెలిసి ఉంటే అది దాని దగ్గరికి చేరుతుందా? అప్పటికి తట్టుకోలేని ఆ ఆకర్షణకి లోనై అలాగే పడి కొట్టుకొంటుందా? అని ఆలోచిస్తున్నాను"

(సశేషం)

"మేలుకోండి - మిత్రులారా !"

- ప్రణవి

తెలుగువారి యింటిమీద
తీతువు కూస్తుంది।
వెలుగురేఖ మింటిలోన
మరుగున పడబోతూంది!!
మేలుకోండి - మిత్రులారా!
మేలుకోండి!
కూడిరండి మిత్రులారా!
కలిసి రండి!! ....

కోటి కోటి గళాలన్ని
ఒక్కటిగా యేకమై
వాదించిన తెలుగుగడ్డ
గొడ్డలి పాల్గాకమునుపే ....

అమరజీవి శ్రీరాములు
ఆత్మార్పణ కావించి
సాధించిన విశాలాంధ్ర
విచ్ఛిన్నం కాకమునుపే ....

చిటికెలో విష బీజం
చెట్టులా పెరిగింది!
కంటిలోని నీటిధార
నెత్తుటిగా మారింది! ....

నడివీధిన తోబుట్టువు
నగ్నమై పోయింది;

నగుబాటులపాలై
తెలుగుతల్లి రోసింది !....
వంటిమీది నూలుపోగు
మంటలలో కాలింది!
మెరుకలన్నీ బూడిదై
నడియింట్లో మిగిలింది !
సాగిపోవు రైలుబళ్ళు
ఆగిపోతున్నాయి !
అన్నదమ్ములిళ్ళన్నీ
దోపిడౌతున్నాయి ....
తెలుగువారి కొంప నేడు
భాగాలై పోతూంది
భోగాల పంటనేడు
రోగాలకు లొంగుతూంది....
రోగాల రూపుమాపి
రాగాలు ప్రసాదించే
వైద్యుడైనవాడు నేడు
ఒక్కడైనా లేడా ? ....
అంతర్యుద్ధాలు వద్దు
అంధులమైపోవద్దు
మూడుపేర్లు మనకొద్దు
మూర్ఖులమైపోవద్దు ....
తెలుగువారమనండి
తెలుగుభాష మనదండి
తెలుగు రక్త మీదేహం
తెలుగువారిదీ దేశం ....

పొగమారిన హరికేన్ లాంతరు, వూగి వుండి "గుప్పు" "గుప్పు" మంటూ, ఎప్పుడు ఆరిపోతుందో నన్న భయాన్ని కలిగిస్తోంది.

"రత్నాలు ఆ లాంతర్ని తదేకంగా చూస్తున్నా, ఆదేమీ పట్టించుకోవటం లేదు. ఆమె మెదడు నిండా, తన భవిష్యత్తు గురించిన ఆలోచనలే!

రత్నాల భర్త నారాయణ, నెల రోజుల క్రితం ఓ ఆక్సిడెంటులో [illegible] చావుబ్రతుకుల మధ్య కొద్ది క్షణాలు కొట్టుకుని, శాశ్వతంగా కళ్ళు మూసేశాడు. అతని మరణానికి సానుభూతి తెలియజేస్తూ, [illegible] వారులు [illegible] నెల రూపాయల కంపెన్సేషన్ మంజూరు చేశారు. అయితే ఆ డబ్బంతా ఆరిపోయేదాకా [illegible] పోవడం చాలా ఆలోచించవలసిన విషయమే.

రత్నాలు దంపతులు, పిల్లా, పాపా లేనోళ్ళు [illegible] దంపతులు. నారాయణకు, అక్క చెల్లెళ్ళు గాని, అన్నదమ్ములు గాని, ఇతరేతర మైన ఆత్మీయులు గాని లేరు. అటు రత్నాలుకి కూడా ఇతర వరసు వాళ్ళ దగ్గర [illegible] ఆనవాయితీ, వరస్పరానురాగంతో [illegible] బ్రతికారు. పాప, ఇప్పుడు ఆ ఒక్క పట్టుకొమ్మా విరిగిపోయే సరికి, రత్నాలు ఒంటరిదాన అయిపోయింది. ఏకాకిగా జీవితాన్ని గడపాలి నగతి పట్టిన తన ఒంటరి జీవితం కంటె,



ఆమెకి భవిష్యత్తు మరీ [illegible] రంగా కనపడింది. [illegible] ప్రశ్న ఆమెను ప్రతి క్షణం కలవర పరుస్తూ వస్తోంది.

ఆ కలవరం రాను రాను హెచ్చుతున్నా, ఆమెలో ఓ [illegible] పుట్టింది. [illegible] చేతిలో కందిరీగ, యేదో చిన్న [illegible] పెట్టుకుని, గౌరవప్రదంగా జీవించాలని నిశ్చ యానికి వచ్చింది. అయితే, రాజా ల్ని [illegible] ప్రావిడెంటు ఫండుగాని, యే [illegible] జీవింత పరకూ చేతిలో [illegible] ఆమెలో నిరు త్సాహాన్ని [illegible] వరిచింది.

"నా అనే వాళ్ళెవరూ లేక పో యినా, [illegible] కొన్నాళ్ళ వింటే ఆ [illegible] ఆవరణ తమ [illegible] వస్తున్న ప్రశ్నింటానికి [illegible] తనకి ఆసరాగా భావించింది రత్నాలు. అయుష్షు దైవస్వరూపులుగా గౌర

చెప్తూ వుండేది. ఆయన అందగా డేం కాదు, యీ వరికి తను యేమ య్యేదో గాని, అప్పుడప్పుడూ తల పోస్తూ వుండేది. తనకి రాజేశ్వరి మైకం గురించి కూడా ఆయన వే [illegible] ప్రయత్నిస్తూ వుండటం, ఆమెని కృతజ్ఞతా భావంతో నింపి వేసింది.

రైటు జోడు చప్పుడు వినిపించి, తలెత్తి [illegible] చూసింది రత్నాలు. పర బ్రహ్మంగారు వస్తూ వుండటం గమ నించి, చప్పున లేచి నుంచుంది. [illegible] వున్న ఓ చిన్న బల్ల ము [illegible], చీర చెంగుతో తుడిచింది.

"రండి బాబుగారూ! కూర్చోండి" అంది వినయంగా.

పరబ్రహ్మం కూర్చున్నాడు.

"ఎప్పుడూ అట్లా దిగులుగా కూర్చుంటావేమమ్మా?" అన్నాడు.

"నా [illegible], అంతే రాసిపెట్టి వుంది బాబూ!" గద్గదస్వరంతో అంది రత్నాలు.

"అదే, అదేం నాకు నచ్చదమ్మా! అలా యెప్పుడూ దిగులుగా వుండి బాధపడితే మాత్రం, బ్రతుకు బాగు పడిపోతుందా చెప్పు? ఏవేవో పి [illegible] అలా యెప్పుడు ఆలోచించడం దేనికి అంటే, అదే పనిగా [illegible] ఆఫీసుల్లో తిరిగి, చెప్పులు అరగగొట్టు కున్నా, యిన్నాళ్ళకి ఆ మైకం పోయే మార్గం చెప్పి యేర్పాటు చేయగలి గాను. ఈ విషయం నా కెంతో తృప్తిని కలిగిస్తోంది. రేపోసారి ఆఫీ సుకు వస్తే, నీకా మైకం ము [illegible]" ఉత్సాహంగా చెప్పాడు పరబ్రహ్మం.

రత్నాలు మొహంలో, సంతోషం ఓ కొత్త వెలుగును తెచ్చిపెట్టింది. చేతిలోకి మైకం వస్తే, ఒక విధమైన గుండె నిబ్బరం యేర్పడుతుందని, త [illegible] భవిష్యత్తుకి ఓ [illegible] [illegible] అవకాశం కలుగుతుందని మురిసిపోయింది. కళ్ళల్లో ఆనంద బాష్పాలు మెరుస్తున్నాయి.

"ఏదో బాబూ, మీరు వుండబట్టి "నా" అనేవాళ్ళెవ్వరూ లేని లోటు నాకు తీరింది. తండ్రి తర్వాత తండ్రిలా, కష్టకాలంలో నన్ను ఆదుకుంటున్నారు. చీకటిలో ప్రయాణం చేస్తున్న నాకు [illegible] మీ ఋణం యెలా తీర్చుకోగలనో, యేమిటో..." కృతజ్ఞతతో అంది.

పరబ్రహ్మం నల్లని పెదవులు మెల్లగా కదిలి, పలుచని మంద హాసాన్ని చిందించాయి. అతని కి కృతజ్ఞతలు చెప్పుకునే వాళ్ళు చాలా మంది వున్నారు. వారిలో రత్నాలు ఒకామె. వాళ్ళందర్నీ తలచుకునే గా [illegible], ఆ మందహాసం.

"అ! దానికేముందిలే రత్నాలూ! మానవజన్మ యెత్తాక, ఒకరి కొకరు సహాయం చేసుకోకపోతే యెట్లా? ఆ పరోపకారబుద్ధి లేని వ్యక్తి సంఘంలో వుండడానికి అనర్హుడం



జాము. నిజం చెప్పాలంటే, ఇదంతా ఆ పరమేశ్వరి విలాసమే కదా! కష్ట దశలో వున్నవారిని ఆదుకుంటుంది, ఆ పరమేశ్వరుడే యెవర్నో ఒకర్ని, వినియోగిస్తాడు. సహాకారాన్ని అందించేవారూ, పొందేవారూ, కేవలం నిమిత్త మాత్రులే. ఇక కృతజ్ఞత తెల్పుకోవడం అంటావా, అది తా [illegible] ఆ భగవంతుడికే చెప్పుకోవాలి. సరే, నేను వెళ్ళొస్తాను. రేపు పొద్దుటికి తయారుగా వుండు. మా నౌకరు వస్తాడు, కారుతో

తలిచి ఆనందమగాశ్చర్యమ్" అంటూ వెళ్ళాడు వరబ్రహ్మం.

అతను కేవలం కష్టదశలో వున్న వాళ్ళని ఆదుకోవటానికే జన్మించి నట్టు భావించింది రత్నాలు.

"అలాగే బాబూ; అయితే వచ్చే సారి అంతవరకూ..." చాలా రోజుల తర్వాత కలిగిన వుత్సాహం ఆమెలో మొలకెత్తింది.

వరబ్రహ్మం హుందాగా నడిచి పోయాడు.

దొరుకున్న ధైర్యంతో, తన భవిష్యత్తును వూహించేసుకుంటూ, ఆలోచనలతో ఆ రాత్రి పీడకలలో వహరించసాగింది రత్నాలు. హాస్పిటల్ లాంతరు మరీ పొగలు గ్రక్కుతోంది. అయినా, ఆమె పట్టించుకోలేదు.



వరబ్రహ్మంగారు చెప్పింది వేద వాక్యంగా ... సరిగ్గా పదిగంటలకు తయారయ్యే వుంది రత్నాలు. వరబ్రహ్మంగారి నౌకరు అందముగా పదివేలల ... ముల ... డబ్బులు రత్నాలు ... వెంట బయల్దేరింది. వరబ్రహ్మంగారు తన ... ఎన్ని శ్రమలు తీసుకుంటున్నారు... అనుకుంటూ మనస్సులో అభినందిస్తుంది.

కంపెన్సేషన్ మూడువేల రూపాయలు; ప్రొవిడెంట్ ఫండు పదహారు వందలూ, ఆమెకి ముట్టాయి. అంత డబ్బు ఒక్కసారి చూసే సరికి, ఆమె కళ్ళు జిగేల్ మన్నాయి. ఆ పైకమంతా తన దగ్గర పెట్టుకుని, యింటికి ... తే ఏమవుతుందోనన్న భీతి కలిగిందామెకి. తన భయాన్ని ఆమె వ్యక్తం చేయబోతూ వుండగానే వరబ్రహ్మమే అందుకున్నాడు.

"ఏమండీ, అంత డబ్బు దగ్గర పెట్టుకుని, యింటికి వెళ్ళగలరా? రోజులు చూస్తే, యేం బావులేవు" అన్నాడు. అభిమానం వుట్టిపడుతూ వుంది.

ఆయన యెంత సహృదయులు? తన బాధ్యత తీరిపోయింది కదా అని వూరుకోలేదు. నిజంగా యితరుల మంచి కోరే వ్యక్తులు, యింతమంది వుంటారీ ప్రపంచంలో?... అన్న భావన రత్నాలులో మరింత కృతజ్ఞతా భావాన్ని పెంపొందించింది.

"అవును, నాకూ భయంగానే వుంది బాబుగారూ: మీ దగ్గరే ఈ డబ్బు వుంచండి. యింటి దగ్గర యిచ్చేద్దురు గాని..." అంటూ, అంత మొత్తాన్ని వరబ్రహ్మంకి అందించింది.

"సరే: యింతా చేసినవాణ్ణి, యీ భారాన్ని మొయ్యలేకపోతానా? నువ్వు వెళ్ళవతే. డబ్బంతా యింటికి తీసుకొచ్చి యిస్తాను" అంటూ ఆ పైకాన్ని లాల్చీ జేబుల్లో పెట్టాడు వరబ్రహ్మం.

రత్నాలు నిశ్చింతగా, నిర్భయంగా ఆ కొండదారి వెంట యింటివేపు దారి తీసింది.

పన్నెండు గంటలు దాటింది. గాలి స్తంభించిపోయినట్టుగ, ఆకులు కూడా అల్లాడ్డంలేదు. ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలన్నిం, అక్రమాలన్ని, కళ్ళారా చూస్తున్నా యేమీ చెయ్యలేకపోతున్నందుకు గామోమ్, సూర్యుడు కోపంతో కళ్ళెఱ్ఱజేసి చూస్తున్నాడు అంత ఎండలోనూ వద్యాపతి పరబ్రహ్మం

అప్పుడే శాస్త్రంత యొంగిలిపడి తు ముంచి. రత్నాలు పరబ్రహ్మం గార్ని చూడగానే, సగౌరవంగా లేచి నుంచుంది. బల్ల శాస్త్ర ముందుకు వేసి, చీర చెంగుతో శుభ్రం చేసింది. పరబ్రహ్మం, కూచు న్నాడు. శ్రమ తీమతుని, యొందలో వచ్చినందుకు సాక్ష్యంగా మొహం స్వేదబిందువులతో నిండిపోయింది. పై వుత్తరీయంతో మొహాన్ని ఒకసారి ఒత్తుకున్నాడు లాల్చీ జేబులోంచి చేతిని పోనిచ్చాడు.

రత్నాలు దృష్టి, అతని చేతికే వుంది. జేబులోంచి పైకొచ్చి తీస్తా డనుకుంది. కాని ఆ యేమి చేతి మాత్రం పైకంరాడు. ఏదో కాగి వున్న తెల్ల కాగితం. ఆమె కేమీ అర్థంకాలేదు.

ఉపన్యాసం యిచ్చేముందు నాయకుడు గొంతు సవరించు కున్నట్టుగా, ఒకసారి గొంతుసవరించు కున్నాడు. పరబ్రహ్మం

● నాన్నా చెట్లు గాలిలో ఎగరగలవా ?

తెలియదు.

సూర్యుడు తూర్పున ఎందుకు అస్తమించడు ?

తెలీదు.

సముద్రంలో కెరటాలు ఎందుకొస్తాయి ?


తెలియదు.

కొడుకు ఏదో అడగబోయి ఊరుకోవటం చూసిన తండ్రి "విర్రా ఆగిపోతున్నావ్ ? సందేహమెందుకు ? తెలీనివి అడిగి తెలుసు కోవాలి.

—రావ్, విశాఖ

"చూడమ్మా రత్నాలూ, నీతో చాలా రోజుల్నించి ఓ విషయాన్ని చెప్పాలను కుంటూనే, నీ పరిస్థితి చూసి; చెప్పలేకపోయాను. నారాయణ బ్రతుకున్న రోజుల్లో అతడికి సహాయం చేయగలిగే వ్యక్తి ఒక్కడూ అగుపించలేదు. అప్పుడప్పుడూ ఆదుకున్న [illegible] నమ్మాడు. నన్ను దేవునితో సమానంగా భావించేవాడు. అతనంటే నాకూ అభిమానం వుండేది. నా మమకారం వుండేది. అతడు యిప్పుడు యే అవసరంలో వున్నా, దగ్గరకు వచ్చేవాడు. [illegible] ఆదుకునే [illegible] మనిషికి, మరో మనిషి చేయగలిగిన సహాయం యేముంటుంది గనుక? కష్టదశలో ఆదుకోవడానికి అదే మానవత్వం. ఆ మానవత్వమే నాలో లేకపోతే, నారాయణకు అప్పుడప్పుడూ అప్పుగా, మూడువేల వరకూ యిచ్చి వుండేవాణ్ణి కాదేమో. ఇంత డబ్బు యేం చూసి ఇచ్చావంటావా? మంచితనం చూసి. ఎందుకయినా మంచిది ఓ నోటు రాసివ్వవోయ్ అంటే కాదనకుండా చిరునవ్వుతో యీ నోటు రాసిచ్చాడు. అవధాని చచ్చిపోయి [illegible]లో వున్నాడో గానీ, శేషయ్య సాక్షి సంతకం పెట్టాడు. ఇవన్నీ కేవలం ఓ పద్ధతిని అనుసరించాలనే వుద్దేశంతో సుమా, నారాయణ మీద నమ్మకం లేక పోవడం వల్ల కాదు. నేను యిట్లాంటి మనిషినో, నీకూ తెలును ఈ సమయంలో, యీ కాగితాన్ని బైటికి [illegible] చూపించడం [illegible] ఇప్పుడు [illegible] నా స్వార్థం... [illegible] అంటూ కాగితాన్ని పెద్ద [illegible] అందించాడు [illegible].

[illegible] రత్నాలకి కళ్ళు గిర్రున తిరుగుతున్నట్టనిపించింది. ఆ నోటు తను చూసి మాత్రం యేం చేస్తుంది? తనకేం అర్థమవుతుంది గనుకనా? అయినా, పరబ్రహ్మం లాంటి పరోపకార బుద్ధిగల మనిషి, అబద్ధం చెబుతాడా, యెలా అనుకోగలదు? మొదట్నుంచీ తనకి సహకరిస్తున్న మనిషి, తనని మోసగిస్తున్నాడేమోనన్న సందేహాన్ని యెలా తెచ్చుకోగలదు? [illegible] మోసం యిందులో యేముందని? [illegible] నోటు [illegible] వెక్కిరిస్తూనే వుంది. అందునా, పరబ్రహ్మంగారు, దైవ స్వరూపులు. అతని ఉద్దేశ్యం యెప్పుడూ మంచినే కోరుతుంది. అన్యాయమన్న పదం అతనికి తెలీదు. అటువంటి పరబ్రహ్మంగారు చెప్పింది నమ్మకపోవడం మరీ అన్యాయం... అనుకుంది రత్నాలు. ఆ నోటు విషయం తనకేం తెలీదనంటే, ఘోర పాపం తనని చుట్టుకుంటుందనుకుంది.



అప్రయత్నంగా ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

"నేను మాత్రం చెప్పవల్సిందేముంది బాబుగారూ. మొగుణ్ణుంచీ మనిషిల్ని ఆదుకుంటున్నారు మీరు. ఆ సంగతి, నాకు మాత్రం తెలీదు గనుకనా? అటువంటి మిమ్మల్ని అన్యాయం చేస్తానా చెప్పండి? ఉపకారం చేసేవారికి, అపకారాన్ని తలపెడతానా? అలా యెప్పుడూ జరగదు బాబూ" అంది.

"కావాలంటే, యీ నోటు, ఎవరికయినా చూపించవచ్చునమ్మా నీ యిష్టం. నేను అభ్యంతరం చెప్పను" మళ్ళీ అన్నాడు పరబ్రహ్మం.

"ఎంతమాట అన్నారు బాబూ? మీ మాటలపై నమ్మకాన్ని పోగొట్టుకోవల్సిన పిచ్చిదాన్ని కాను నేను బాబూ! మీ మీద, మీ … మీద, నాకెప్పుడూ నిండుగా నమ్మకమూ, … లేని పైకాన్ని మీరు … బాబూ!" అంది రత్నాలు.

"బలవంతంగా డబ్బు తీసుకుంటున్నావని గాని, మోసగించి … వసూలు చేస్తున్నానని గాని, అనుకోమాకు."

"అదేమిటి బాబూ, అలా అంటారు! అమూల్యమైన ఆలోచనలే లేవు నాలో. మా డబ్బు మీకివ్వడానికి బలవంత పెట్టకండి చెప్పండి."

"ఈ సమయంలో, నేను చేయగలిగిన సహాయం ఒక్కటేనమ్మా! వృద్ధ దంపతులు గాబట్టి, నిరాశ్రయులు గాబట్టి, మీ శేష జీవితమంతా గడవాలి గాబట్టి, అప్పట్నుంచి వాళ్ళ వడ్డీ, మూడు వేల రూపాయల సొమ్ము వడ్డీ అయిందనుకో - దాన్ని తీసుకుంటున్నాను డబ్బుకి యెంత విలువున్నా, మానవత్వపు విలువన్నది తప్పిపోయి, నిన్ను తిరిగా చెయ్యడానికి నా మనస్సు అంగీకరించడం లేదమ్మా! అందుకనే ఆ వడ్డీ లెక్కలోకి తీసుకోలేదు. మీ కుటుంబం పట్ల నాకు వుండే అభిమానానికి చిహ్నంగా, యీ మాత్రం సహాయమైనా చెయ్యకుండా వుండలేను." అన్నాడు పరబ్రహ్మం తనంతటి ఉదార హృదయుడూ, మానవత్వం గల మనిషీ, సృష్టిలో మరెక్కడా లేడని చెబుతున్నట్టుగా.

"మీ ఋణాన్ని, యీ జన్మలో తీర్చుకోలేము బాబూ!" అని మాత్రం అనగలిగింది, రత్నాలు కృతజ్ఞతను మనసులో నింపుకుని. ఆయన ఆ వడ్డీ మాఫీ చెయ్యకపోయి వుంటే తన గతి ఏమయ్యేదో అన్న భావం మెదిలి, ఉదాత్తతగల గౌరవ భావం చోటు చేసుకుంది.

"ఇంక, యీ నోటు యెందుకు?" అంటూ చేతిలో వున్న కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చించి, పైన వున్న ముగ్గు కాలవలోకి విసిరేశాడు, పరబ్రహ్మం.

"కాంపెన్సేషన్ రూపంలో వచ్చిన మూడు వేల రూపాయలూ, నేను తీసుకున్నట్టే నమ్మా. ఇదిగో ప్రావిడెంటు ఫండు బాపతు వచ్చిన పైకం పదహారు వందలూ" అంటూ మరో జేబులోంచి నోట్లకట్ట తీసి అందించాడు. "లెక్కపెట్టుకో."

"మళ్ళీ అలాగే అంటారేమిటి బాబూ. మీ మీద నమ్మకం లేకనా?" పైకాన్ని అందుకుంటూ అంది రత్నాలు.

"ఈ పైకాన్ని, నీ ప్రాణంతో సమానంగా కాపాడుకోవాలి సుమా! ఏదో చిన్న వ్యాపారం పెట్టుకుని, శేష జీవితాన్ని గడపడానికి ప్రయత్నించు. రోజులు మంచివి కావు. ఎవ్వర్నీ నమ్మకు. ఇంతకంటే నేనేం చెప్పగలను చెప్పమ్మా, వెళ్ళొస్తాను" లేచాడు పరబ్రహ్మం.

"మంచిది బాబూ" కృతజ్ఞతా భావంతో, రెండు చేతులూ జోడించింది, రత్నాలు.

పరబ్రహ్మం, మందహాసం చేస్తుంటూ వెళ్ళిపోయాడు. అతను చించి పారేసిన కాగితం ముక్కల్లో రెండు ముక్కలు కాలవగట్టుపైనే వుండిపోయి, అతనికేసి చూస్తూ

నవ్వుతున్నట్టుగా కదిలాయి గాలికి. అతను మాత్రం అదేం పట్టించుకోకుండా, ముందుకు సాగిపోయాడు.

భవిష్యత్తును గురించి, ఎన్నో ఆశలు పెంచుకున్న రత్నాలు, చేతిలో వెక్కిరిస్తోన్న డబ్బు చూసి, కృంగిపోయింది. ఆమె హృదయం నిస్పృహతో ముడుచుకుపోయింది. తను ఊహించిందేమిటి? ఇప్పుడు నిజంగా జరిగిందేమిటి?... భవిష్యత్తు తల్చుకుంటేనే ఆమెకి భయం వేసింది. బరువుగా ఒక నిట్టూర్పు విడిచి, చెమ్మగిల్లిన కళ్ళు చీర చెంగుతో తుడుచుకుని, ఆ పైకాన్ని పెట్లో పెట్టేసింది.

ఆ రోజు నించీ, పరబ్రహ్మం ఆ యింటి గడప తొక్కలేదు. ఆ అవసరం అతనికి కనిపించలేదేమో మరి!

పాపం, రత్నాలుకి యేం తెలుసు. పరబ్రహ్మం తనకి అన్యాయం చేశాడని? ఆమెకేం తెలుసు–కోర్కెని విషమిచ్చి, తన ఆశల్నే హత్య చేశాడని? ఆమెకేం తెలుసు – ధనాశాపిశాచి అయిన పరబ్రహ్మం, నమ్మిన తనని ద్రోహం చేసి, ఆ నోటుని జనాయించాడని? ఆమెకేం తెలుసు – అతని అన్యాయానికి బలైన తను మూడు వేల రూపాయల నష్టపోయిందని?

ఆమెకి తెలిసిందంతా, ఒక్కటే! పరబ్రహ్మం, పరమ పవిత్రుడని, దైవస్వరూపుడని, మానవత్వంగల ఒక మనిషని; అందుకే అతన్ని గుడ్డిగా గౌరవించింది ... నమ్మింది. కాని నమ్మిన వాళ్ళను మోసం చెయ్యడం మంచిగా మసిగొంతులు కొయ్యడం పరబ్రహ్మానికి పరిపాటేనని ఆమెకి తెలీదు. ఆమెకా అర్థమైన తప్పు ఓంతన లేక, మోసపోయింది. ఆమె మంచితనమే ఆమెను వంచించింది. పాపం!

* ♦ *

సంవత్సరం తిరక్కముందే యెందరో అన్నారు రత్నాలు పొరుగూరులో అడుక్కుతింటుందని. ఆ విషయం పరబ్రహ్మం చెవిన పడింది. అయితేనేం– అతను అంతగా బాధపడలేదు. ప్రతి చిన్న విషయానికి బాధపడేటంతటి హృదయం కాదతనిది. ఆ కల్లని పెదాలు మాత్రం విశాలంగా ఓ పొడినవ్వు నవ్వుతున్నాయి. ఒకడు నాశనమైతే గాని మరొకరు బాగుపడరు. అది పరబ్రహ్మం నమ్మిన్న సత్యాల్లో ఒకటి. రత్నాలు, అడుక్కుంటేనేం తనకేం? తన పెట్టెలో అలాంటి మరో మూడు వేలు పెరిగింది... అనుకుని, తృప్తిగా నవ్వుకున్నాడా మానవుడు.

రత్నాలు మాత్రం యిప్పటికీ నిజం తెలుసుకోలేదు. ఇంత జీవాన్ని గుర్తించలేదు ఆమె ఎప్పుడో, ఎక్కడో యెప్పటికి తెలియని అనామకురాలిగా కన్నుమూస్తుంది. ఎవరిక్కావాలి?

●

జ్యోతి ఉగాది

సినిమా పాటల పోటీ

రూ 350-00 ల విలువచేయు

బహుమతులను గెలవండి !

ప్రవేశ రుసుములేదు ! అతిసులభము !

మీ అభిప్రాయాలు నిర్మాతల దృష్టికి

తీసుకురావటానికి మంచి అవకాశం

1. శ్రీ ప్రొడక్షన్స్ వారి "ఆస్తులు-అంతస్థులు"
2. గోపాలకృష్ణా ప్రొడక్షన్స్ వారి 'కథానాయకుడు'
3. శాంతి పిక్చర్స్ వారి 'మహాబలుడు'
4. హి హా ఫి న్ వా 'సప్త స్వరాలు'

మూడే నిబంధనలు

1. పాటలను ప్రత్యేకంగా గమనిస్తూ పై చిత్రాలను చూడండి. సంగీత, సాహిత్య, సన్నివేశాలదృష్ట్యా పాటలు ఉత్తమంగా

ప్రస్ఫుటనీయించే ఒక చిత్రాన్ని యెన్నుకోవాలి. ఆ ఒక్క చిత్రంలో అత్యుత్తమ మనిపించే ఒక పాట గురించి, మీాకెందుకు నచ్చిందో వివరణంగా 15 పంక్తులకు మించకుండా వ్రాయండి

2. అదే చిత్రంలో మీాకు నచ్చని పాటయేదో కూడ ఆ కాగితంపైనే వ్రాయండి. దీనికి కారణాలు వ్రాయనవసరం.

3. కాగితానికి ఒక వైపునే వ్రాయండి. దిగువ మీా పేరు పూర్తి విలాసం వ్రాయండి.

* పై వాటిలో యే ఒక్క నిబంధనా యే మాత్రం అతిక్రమించకూడదు,

* సంపాదకునిదే తుది నిర్ణయం

* మార్చి నెలాఖరులోగా మీా సమాధాన పత్రాలు 'జ్యోతి' కార్యాలయం చేరాలి. కవరుపై "జ్యోతి పాటల పోటీ" అని వ్రాయాలి.

* ఏ కారణం చేతనైనా మార్చి 20 తేదీ లోగా పై చిత్రాలలో ఏదయినా విడుదల కాకపోతే ఆ చిత్రం గురించి పోటీ పైనెలకు వాయిదా వేయబడుతుంది. మిగిలినదంతా మామూలే.

ఎనిమిది బహుమతులు

ఒక్కో చిత్రం గురించి వ్రాసిన వాటిలో ఉత్తమమైనవి రెండింటికి (మొత్తం ఎనిమిది) బహుమతులు తలా ఆరు పాటలకు పైగా నిలువచేయు గ్రామఫోన్ రికార్డులు, శ్రుతికి, మతికి ఆహ్లాదం కలిగించేవి. వీటి ఎన్నిక సుప్రసిద్ధ చిత్రసంగీత వ్యాఖ్యాత శ్రీ.వి.ఎ.కె. రంగారావు చేశారు.



రానున్న చిత్రాలు

● కన్నుల పండుగతో కలకంఠి కన్నీరా?

మీనాక్షి (జె. ఆర్. విజయ) గారవంగా కుటుంబంలో పుట్టి పెరిగింది. విధి వక్రించి ఆ కుటుంబ పరిస్థితి తారుమారయింది. మూలిగే నక్కపై తాటికాయ పడిందన్నట్టు ఒక మరో ప్రమాద ఘటన మీనాక్షిని గ్రుడ్డిదాన్ని చేసింది.

ఆగని బ్రతుకు జీవితమై అంధురాలైన మీనాక్షి పినతండ్రి (బాలు ...) [illegible] పిన తల్లి (సూర్యకాంతం) పెట్టే కష్టాలు [illegible] గడుస్తోంది [illegible] పోలీస్ ఇన్స్పెక్టర్ రవి (శోభన్ బాబు) ఆదరాభిమానాలు లభిస్తాయి. ఆ ఆదరాభిమానాలు ప్రేమగా మారతాయి.

● ప్రేమకు ఫలితమేమిటి? గ్రుడ్డి మీనాక్షి జీవిత వలయాలు వక్రించాయా? ఆ వక్రించిన పరిస్థితుల్లో ఆమెను నీడలా వెన్నంటి అడుగిడి ఆమె జీవిత కుసుమం వాడిపోనివ్వకుండా చూసిన భాగ్యశాలి ఎవరు?

పై ప్రశ్నలకు సమాధానం



"కదలడు - వదలడు"లో విజయలలిత



"కన్నుల పండుగ" చిత్రంలో శోభన్‌బాబు, కె. ఆర్. విజయ

ప్రఖ్యాత వి. ... రంగా సమర్పించు ... ప్రొడక్షన్స్ వారి "కన్నుల పండుగ" ఇవ్వగలరు.

● బంగారు కుటుంబం

షూటింగు ప్రారంభోత్సవం

శ్రీ ... మూన్ వారి "బంగారు కుటుంబం" చిత్రం షూటింగు ప్రారంభోత్సవం 1-2-69 తేదీన వాహినీ స్టుడియోస్‌లో ... రంగా వేయబడిన సెట్ మీద జరిగింది. అంజలి దేవి, గుమ్మడి లాంఛనంగా పాల్గొన్నారు. వాహినీ స్టుడియోస్ అధిపతి శ్రీ నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అపరాజిత డిస్ట్రిబ్యూటర్ శ్రీ గంగ్వాల్ క్లాప్ కొట్టారు. ప్రారంభోత్సవ సభకు సినీపత్రికల వారు ప్రముఖులనేకులూ విచ్చేశారు.

● కదలడు - వదలడు

శ్రీ ... వారి ప్రథమచిత్రం "కదలడు - వదలడు" శ్రీ బి. విఠలాచార్య ... దర్శకత్వంలో వాయువేగంతో తయారవుతోంది. ఇప్పటికి 10 రీళ్ళు పూర్తి అయింది. 4 పాటలు రికార్డింగ్ చేశారు. ఇందులో ఎన్. టి. రామారావు, రామకృష్ణ, మిక్కిలినేని, వాణి, ... కామల, సత్యనారాయణ,

...బాను, ధూళిపాళ, బాలకృష్ణ, ...శక్, మోతుకూరి సత్యం, జయలలిత, విజయలలిత, ఛాయాదేవి, రాజేశ్వరి ప్రభృతులు నటిస్తున్నారు. రచన: వీటూరి, సంగీతం: టి. వి. రాజు, కెమెరా: వేణు, నిర్మాతలు. శ్రీ కందరవల్లి సీతారామస్వామి, శ్రీ గుత్తా సుబ్బారావు స్టూడియో: వాహిని.


● విచిత్ర కుటుంబం

శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలిమ్స్‌వారు తమ తొలి చిత్రానికిగాను పై పేరును

స్థిరీకరించారు ఎన్. టి. రామా రావు, సావిత్రి, కృష్ణ, విజయనిర్మల, నాగభూషణం రాజబాబు, శోభన్ బాబు షీలా, మీనాకుమారి మొదలగు ప్రముఖ తారాగణం నటిస్తున్న యీ చిత్రానికి దర్శకత్వం కె. ఎస్. ప్రకాశరావు సంభాషణలు భమిడిపాటి, సంగీతం టి. వి. రాజు, నిర్మాత వి. కె. పి. సుంకవల్లి

● దిగ్విజయా ఫిలిమ్స్

ఫిబ్రవరి ... తారీఖున ... 11 ... వాహిని స్టూడి



"బలే అబ్బాయిలు" చిత్రంలో కె. ఆర్. విజయ, కృష్ణ



మూగనోములో నాగేశ్వరరావు, జమున

తోటలో అభిరామంగా జరిగిన దిగ్విజయయావారి పరిగొత సాంఘిక చిత్రంలో హరనాథ్, వర్మ, శ్రీనాగరత్న, జామకృష్ణ, ఎం. ఎల్. వి, రావి కొండలరావు, విజయనిర్మల, రమాప్రభ, ... మొదలయినవారు నటిస్తున్నారు.

శ్రీ శోభనాద్రిరావు దర్శకత్వం వహించే యీ చిత్రానికి నిర్మాతలు శ్రీయుతులు కె. జయశేఖర్, జి. వి. కృష్ణయ్య గారలు.

విడుదల – రాజుల ఫిలింస్

● తెలుగు ప్రేక్షకులకు మదర్ ఇండియా

దాదాపు ఒకటిన్నర దశాబ్దం క్రితం కీర్తిశేషులు శ్రీ మెహబూబ్ ఖాన్ నిర్మించిన 'మదర్ ఇండియా' చిత్రం భారతదేశంలోనేగాక, కొన్ని ప్రపంచదేశాలలో కూడా విశేషమైన కీర్తిని సంపాదించింది. తల్లిబిడ్డల అనురాగాన్ని ఈ చిత్రంలో ఒక మహోన్నతమైన రీతిలో విశద పరచటమేగాక, ప్రతి తల్లికీ దేశంపట్ల, తన సంతానం పట్లగల పవిత్రమైన బాధ్యతను కూడా సాక్షాత్కారంగా నిరూపించటం జరిగింది. అంతటి మహత్తరమైన చిత్రాన్ని యీనాడు యువనిర్మాతలైన శ్రీ ఎస్. శేషగిరిరావు, శ్రీ హరిబాబు గారలు తెలుగులో బాబు పిక్చర్స్ బ్యానర్ పేరిట ప్రదర్శనార్హం చేస్తున్నారు.

'మదర్ ఇండియా' చిత్రాన్ని

హృద్యంగా, ఉదాత్తంగా చిత్రించాలని నిర్మాతల అభిప్రాయం. ఏ చిన్న పొరపాటు చేసినా, ఇది శ్రీ మెహబూబ్ ఖాన్ కృషికి కించపరచినట్లు అవుతుంది. అని [illegible] తాం అన్నారు నిర్మాతల్లో ఒకరైన శేషగిరిరావు. జూన్ [illegible] చిత్రం పూర్తి కాగలదని ఆయన అన్నారు.

శ్రీమతి జమున మాతృమూర్తిగా నటించే యీ చిత్రంలో ఆమె కన్న బిడ్డలుగా శోభన్ బాబు, కృష్ణంరాజు నటిస్తున్నారు. ఇతర పాత్రధారులు: జగ్గయ్య, నాగభూషణం, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, రమాప్రభ, [illegible] నిర్మల ప్రభృతులు. ఈ చిత్రం ద్వారా ఒక [illegible] కొత్తదనం వెండితెరకు పరిచయం కాగలదు.

విడుదల: లక్ష్మీ ఫిలిమ్స్.

● చిత్రకల్పనవారి చిత్రంలో శ్రీ అక్కినేని నూతన పోకడలు

చిత్రకల్పన వారు [illegible] తొలి చిత్రం [illegible] గోదావరి తీ[illegible] చిత్రీకరిం[illegible]

ఈ చిత్రంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు [illegible], యువకుడు గోపిగా [illegible] ముఖ్యపాత్రలను నూతన పోకడలతో నటిస్తున్నారు. [illegible] గడ్డంతో విజయనిర్మల [illegible] వేషంలో [illegible] నడుపుతూ గోపి (అక్కినేని నాగేశ్వరరావు) [illegible] పిప్పించిన వ్యక్తి.



బంగారు పంజరంలో పుష్పవల్లి, శోభన్ బాబు. రా కొండలరావు, వాణిశ్రీ, జూ. శ్రీరంజని



ఉత్సవ వేళ సౌందర్యంగా అలంకరించిన ...

"హవ్వారే అవ్వా ... హైలెస్సో ఆ... హా...
టీవీ యవ్వారమూ కా హైలెస్సో"

పాటను నాగేశ్వరరావు, విజయనిర్మలపై చిత్రీకరించారు.

గుమ్మడికాయ లమ్ముకొంటున్న తెలుపలేనట్టి అలవాటు ప్రకారం తమ వేసిన పెద్ద మనిషి (నాగభూషణం)కి పూజారి వేషంలో గోపి (నాగేశ్వరరావు) బుద్ధిచెప్పిన సన్నివేశాన్ని [illegible] చిత్రీకరించారు.

తారాగణం :- నాగేశ్వరరావు, నాగభూషణం, కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య, [illegible], విజయనిర్మల, సంధ్యారాణి, సూర్యకాంతం, శాంతకుమారి, [illegible] మొదలగువారు.

సాంకేతిక వర్గం: రచన, మాటలు - ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు - ఆరుద్ర, సంగీతం - కె. వి. మహదేవన్, ఛాయ - వెంకటరత్నం, నృత్యం - తంగప్ప, కళ - [illegible] వి. సుబ్బారావు, దర్శకత్వం - బాపు, నిర్మాత - ఎస్. ఎస్. మూర్తి, విడుదల లక్ష్మీ ఫిలింస్.

● తరలే అబ్బాయి

శ్రీ దేవి కంబైన్స్ వారు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికి దాదాపు 12 రీళ్ళు పూర్తయింది.


తారాగణం - కృష్ణ, కృష్ణంరాజు, రామ్మోహన్, గుమ్మడి, రేలంగి, సత్యనారాయణ, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, కె. ఆర్. విజయ, గీతాంజలి, పండరీబాయి.

సాంకేతికవర్గం-మాటలు పి. శెట్టి, పాటలు - దాశరథి, కొసరాజు, డా. సి. నా. రె, కె రా- [illegible] బాబు, సంగీతం - ఘంటసాల, ఛాయ - [illegible] గోపాలరావు, సహాయ దర్శకుడు - [illegible] యాసాగర్, నిర్మాత - [illegible] సుబ్బారావు, దర్శకత్వం - [illegible], విడుదల-జ్యోతి పిక్చర్స్.

● సరికొత్త పంథాలో, భారీ తారాగణంతో డి. వి. యస్. ప్రొడక్షన్స్ గండికోట రహస్యం

జానపద చిత్ర నిర్మాణానికి ఒక నవ్యతను చేకూరుస్తూ, సరికొత్త పంథాలో ఒక మహోన్నతమైన జానపద చిత్ర నిర్మాణాన్ని శరవేగంతో కొనసాగిస్తున్న డి.వి.యస్. ప్రొడక్షన్స్ వారు తమ ఈ చిత్రానికి "గండికోట రహస్యం" అని పేరు పెట్టారు. భారీతారాగణంతో, ప్రత్యేకించి ఆంధ్రప్రేక్షకుల ప్రియతమ నటులు శ్రీ ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయంతో అనేకమైన అందచందాలను వ్యక్తమనోహరంగా సంతరించుకొంటున్న ఈ చిత్రం

మిగతా ●



"కన్నుల పండుగ" చిత్రంలో శోభన్‌బాబు, కె. ఆర్. విజయ

★

మూ గ ము నో లో నాగేశ్వరరావు, జమున



యింత వరకు [illegible]దిలిస్తు తయా
రైంది

శ్రీ ఎన్. టి. రామారావుతో పాటు ఈ చిత్రంలో యువతరం పాలిట మన్మథ మోహన తార జయలలిత, [illegible] దేవిక, రాజనాల, రాజబాబు, మిక్కిలినేని, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, రావి కొండలరావు, హేమలత, రమాప్రభ ప్రభృతులు ముఖ్య భూమికలు ధరిస్తున్నారు.

● బొమ్మలు చెప్పిన కథ

సురేష్ మూవీస్ వారి [illegible] చిత్రం పూర్తి [illegible] విడుదల కాగలదు

కాంతారావు, కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, రాజబాబు, సంధ్యారాణి ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు-జి. విశ్వనాథం

నవయుగవారి ద్వారా విడుదల అవుతున్న ఈ చిత్రానికి నిర్మాత డి. రామానాయుడు.

● అక్కినేని

ద్విపాత్రాభినయం

సురేష్ [illegible] తయారి చిత్రంలో [illegible] శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయం చేయనున్నారు. ఇతర ముఖ్యపాత్రలలో జగ్గయ్య, నాగభూషణం, సత్యనారాయణ, రాము [illegible] విజయ, భారతి, ఋష్యేంద్రమణి, పండరీబాయి [illegible] నటి[illegible]రు

మరో ప్రపంచం

అక్కినేని [illegible] ప్రయోగాత్మక చిత్రం 'మరో ప్రపంచం' గాంధి జయంతి సందర్భంగా అక్టోబరు 2 వ తేదీన విడుదల చేయాలని సంకల్పిస్తున్నారు



[illegible] - [illegible] అక్కినేని [illegible] - అదుర్తి [illegible]

చైత్రమాసమ్

"నన్ను రక్షించండి. నాకు చచ్చి పోవాలని లేదు"

ఇవి అందాల అభినేత్రి మధుబాల చివరి మాటలు. ముప్ఫై ఆరవ సంవత్సరం నిండి పది రోజులైనా తిరగకుండానే అందమైన తన భౌతిక కాయాన్ని విడచి పెట్టి వెళ్ళిపోయిన మధుబాల 1945 నుంచి 1955 వరకూ వెండి తెరకు విజయంగా నిలుస్తూ వచ్చిన మహారాణి.

[illegible] ఆరోగ్యముతో ప్రొజ్ఞా [illegible] దిలీప్ కుమార్ [illegible] రాష్ట్రా [illegible] సామగ్రా [illegible] మధుబాల [illegible] ఎప్పుడు [illegible]

తుండా అవి [illegible] పోయిన [illegible] చిత్రాలు [illegible] ఉన్నాయి [illegible] తీస్తున్న 'జాలీ' [illegible] ఎం. వి. రామన్ దర్శకత్వంలో రంగుల్లో తయారవుతున్న 'జ్వాలా' [illegible] దేశంగా వీటికి వసేనా జరగలేదు. 'జ్వాలా' ఆగిపోవటానికి [illegible] కారణం [illegible] 1966 [illegible]

ఎం. ఎ. శెం. ర గో[illegible]



మధుబాల

నాయకుడైన రాజ్ కపూర్ తో అప్పట్లో కొన్ని ఫోటోలు పత్రికలో వేశారు. చూడటానికి ఎండుగా, ముత్యంలా అందంగానే వుంటే పూర్తిగా కోలుకోలేదన్న ధైర్యం కలిగింది అందరికీ.

ఏడేళ్ళ క్రిందటనుంచీ కిశోర్ కుమార్ ని వివాహమాడింది మధుబాల. అప్పటికి ఆమె పూర్వ ఆరోగ్యం (మాటేగా) పూర్తిగా తొలగిపోలేదు. కాని కొంత ఉపశమనం వచ్చింది. పెళ్ళైన రెండేళ్ళకు మధుబాలకు హృద్రోగం వుందని తెలిసింది. పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా యిచ్చిన మీదట నటించడం మానివేసింది. అప్పట్లో కొంతవరకు జరిగి వున్న 'షరాబీ' చిత్రం మాత్రం 'డబుల్'తో పూర్తిచేసి విడుదల చేశారు. ఈ రెండు చిత్రాలు మాత్రం యెప్పటికైనా కోలుకుంటుంది కదా అని ఆపి పెట్టారు. అర్ధాంతరమైన చిత్రాలలో 'జ్వాలా' విడుదల కావచ్చుగాని 'చాలాకీ' మాత్రం వెలువడటం అసంభవమని తెలిసిన వారి అంచనా.

మధుబాల బేబీ ముంతాజ్ గా కొన్ని చిత్రాలలో నటించింది. వాటిలో చెప్పుకోదగినది బాంబే టాకీస్ వారి 'బసంత్'. ముంతాజ్ శాంతి, ఉల్హాస్ తనయగా నటించటమేకాక నృత్యంచేస్తూ కొన్ని పాటలూ తన స్వంత కంఠంతోనే పాడింది. వయసు వచ్చిన తరువాత నాయికగా మొదటి చిత్రం కిదార్ శర్మ నిర్మించిన 'నీల్ కమల్'. ఇందులో రాజ్ కపూర్ కూడా నాయకుడిగా మొదటి అవకాశమే. 1947 లో విడుదలైన ఈ చిత్రం పరాజయం పొందినది. కాని తర్వాత రాధాకృష్ణగా నటించిన 'అమర్ ప్రేమ్' కూడా అంతంత మాత్రంగానే వున్నా, మధుబాల వెనుకబడకుండా కాపాడినది ఆమె అందం.



భలే అబ్బాయిలు లో నూతన తార

[illegible] తెలుసు [illegible] ప్రొడ్యూస్ చేసిన [illegible] 'మహల్' [illegible] అశోక్ కుమార్. [illegible] విజయాన్ని, ప్రశంసల [illegible] ఈ చిత్రం సాధించిన [illegible] మధుబాల ధృవతార [illegible] వెలగటం మొదలుపెట్టింది.



"కథానాయకుడు"లో "కథానాయకుడు" రామారావు

మొత్తం మీద మధుబాల [illegible] లలో నటించి [illegible]. వాటిల్లో 'తీరందాజ్', 'సాకీ' వంటి [illegible] చిత్రాలూ వున్నాయి. 'బాయ్ ఫ్రెండ్' 'హాఫ్ టికెట్', వంటి తేలిక చిత్రాలు వున్నాయి 'చల్తీ కా నామ్ గాడీ', 'అమర్', 'మిస్టర్ అండ్ మిసెస్ 55' 'మొగల్ ఎ ఆజం' వంటి ఉత్తమ చిత్రాలూ వున్నాయి.

దిలీప్, మధుబాల జంట మొదటి [illegible] [అమర్, మొగల్ ఎ ఆజం, తరానా, సంగ్దిల్] ఆనాటి ప్రముఖ నటులందరితోనూ విజయవంతమైన చిత్రాలలో పాల్గొన్నది. మధుబాల, దేవానంద్ [కాలా పానీ, షరాబీ,] మధుబాల, అశోక్ కుమార్ [ఏక్ సాల్, మహల్, చల్తీ కా నామ్ గాడీ] ప్రదీప్ కుమార్ [షిరీన్ ఫర్హాద్, యహూదీ కీ లడ్కీ, రాజ్ హఠ్], షమ్మీకపూర్ [రైల్ కా డిబ్బా], భారత్ భూషణ్ [బర్సాత్ కీ రాత్, గేట్ వే ఆఫ్ ఇండియా, ఫాగున్] వీరందరూ మధుబాల నాయికగా రాణించిన వారే.

కిషోర్ కుమార్ తో 'ఢాకే కీ మల్మల్', 'హాఫ్ టికెట్', 'ఝుమ్రూ', 'మెహలోం కే ఖ్వాబ్' 'హౌరా బ్రిడ్జ్' ఇత్యాది చిత్రాలలో నటించింది.

తన తండ్రి అతుల్లాఖాన్ అధ్వర్యాన 'నాతా', 'మెహలోం [illegible]



సప్తస్వరాలులో కాంతారావు, రాజశ్రీ

"ఫ్యాక్" ఇతర చిత్రాలు నిర్మించింది. ఇవి అంతగా విజయాన్ని సాధించనందున నిర్మాణకార్యక్రమానికి స్వస్తి చెప్పడం జరిగింది

మధుబాల నలుగురు అక్కచెల్లెళ్ళు అందరిలోకి చిన్నది "హాంటెడ్ జమా" చిత్రంలో నటించింది. అలాగే స్విన్ "రైల్ కా డిబ్బా" చిత్రంలోను "మదర్ డియర్" "జిన్ దేశ్ మే గంగా బహతీ హై" చిత్రాలలోనూ నటించారు. వీరందరిలోకి మధుబాల పోలికలు ప్రస్ఫుటంగా వున్న మధుబాల తీరు సాయివేరు.

కడపటి విడుదలైన మధుబాల చిత్రం "షరాబి"

ఇటువంటి తారకు 36 ఏళ్ళకే నూరేళ్ళు నిండటం విధివిలాసం.



"కథానాయకుడు" లో

జయలలిత





బొమ్మలు చెప్పిన
కథలో
విజయనిర్మల